జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 1-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 412 పేజీలు: 4 వెల : రూ.7

# ఇచ్ఛాపురంలో.. లీజుల మాఫియా



* విచారణ పేరిట తప్పులు గల్లంతు చేసిన యంత్రాంగం * ఖజానాకు రావాల్సిన ఆదాయం.. అధికారుల చేతుల్లోకి
* జీవో ఆర్.టీ నెం.763 వెలుగులోకి తెచ్చిన చీకటి అస్తిత్వం

శ్రీకాకుళం, జూలై 31 (వార్త): ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో చోటుచేసుకున్న లీజుల గందరగోళం... గత కొన్నేళ్లుగా ప్రజల అనుమానాలకు కేంద్రబిందువైంది. వేలాది రూపాయలు ఖజానాకు రావాల్సిన దుకాణాల ఆదాయం... అధికారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని అప్పట్లో వచ్చిన ఆరోపణలు పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఆర్.టీ నెం.763 ఈ వ్యవహారానికి ఒక 'నాటకీయ ముగింపు' ఇచ్చిందని, తేలికపాటి శిక్షలతో తప్పులు గల్లంతు చేశారని స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అవినీతిపై ఆరోపణలు:**

ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో 81 షాపుల లీజులు అక్రమంగా పొడిగించారు. నలుగురికి లీజులను అక్రమంగా బదిలీ చేశారు. లీజు రీన్యూవల్ పేరుతో లక్షల రూపాయల లంచం తీసుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై విజిలెన్స్ శాఖ 2017లో నివేదిక ఇచ్చి, అప్పటి కమిషనర్లు సి.హెచ్ సత్యనారాయణ, పి.రవిబాబు, అలాగే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఎం.వి. రమణ, టి. లక్ష్మణరావులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.

**విచారణలు.పూర్తి... కానీ తప్పులకు శిక్ష లేనట్లే!**

తొలుత విచారణాధికారిగా నియమితుడైన ఆర్డీఎంఏ విశాఖ కమిషనర్ కె.రమేష్ ఇచ్చిన నివేదికలో ప్రధాన ఆరోపణలు 'సాక్ష్యాలతో సిద్ధం కాలేదు'గా తేల్చారు. తర్వాత మళ్ళీ ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించి, మరొక నివేదిక తెప్పించింది. చివరికి ఈ ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లపై చర్యలు తీసుకోకుండానే బయటపడ్డారు. కేవలం ఇద్దరు కమిషనర్లపై "సెన్సర్" అనే తక్కువ శిక్ష విధిస్తూ ప్రభుత్వం తేలికగా మట్టికరిపించినట్లయ్యింది.

**ప్రజల్లో అసంతృప్తి.. మిగిలిన ప్రశ్నలు ఇవే !**

ఈ వ్యవహారం ఇంతతో ముగిసినట్టు ప్రభుత్వ జీవో పేర్కొన్నా... ప్రజలలో మాత్రం అసంతృప్తి అంతకంతకూ పెరుగుతోంది. వందల మంది వ్యాపారుల జీవితాలకు ప్రభావం చూపిన లీజు అక్రమాలపై ప్రభుత్వం శిక్షలు ఎందుకు తేలికపాటిగా విధించింది. విజిలెన్స్ నివేదికలో అవినీతి నిర్ధారణ అయినా... ప్రభుత్వం ఎందుకు గట్టి చర్యలు తీసుకోలేదు. 'ఇలాంటి చర్యల వల్ల స్థానిక అవినీతి వ్యవస్థకు బలమే కదా? అనే ప్రశ్నలు గుప్పుమంటున్నాయి.

**విచారణ పేరుతో కాలయాపన!**

ఈ వ్యవహారం 2016లో మొదలై... 2025లో తుదిశాసనంతో ముగిసింది. మధ్యలో ప్రభుత్వం పలుమార్లు విచారణలు చేపట్టి... చివరికి చిన్న శిక్షలతో ముగించడం పట్ల ప్రజాప్రతినిధులు, పౌరసంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దోషులు బయటపడినా కూడా అధికార యంత్రాంగం లాలూచీగా వ్యవహరిస్తోంది. ఇది మున్సిపాలిటీల్లో అవినీతికి లైసెన్సే...అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చివరిగా...**

ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో లీజుల అక్రమాలపై వచ్చిన ఆరోపణలు, విచారణల రీత్యా తేల్చిన తీర్పు... ప్రజల నమ్మకాన్ని కాదని, అధికార తంత్రం ఎలా పని చేస్తుందో మరోసారి రుజువు చేసింది. ఈ వ్యవహారం పాలనాపరమైన పారదర్శకతపై వేసిన మచ్చగా చెరగనంత కాలం మిగిలిపోతుందనడంలో సందేహమే లేదు.

* మొదటి దశలో 580 కేంద్రాలు ఏర్పాటు * రూ.26 కోట్లతో ప్రాజెక్ట్
* ఉత్తర్వులు విడుదల చేసిన మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

# ఏడు నగరాల్లో.. స్మార్ట్ వీధి విక్రయ కేంద్రాలు



శ్రీకాకుళం/అమరావతి, జూలై 31 (వార్త): వీధి వ్యాపారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ చర్యలు చేపట్టింది. 'స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్' పేరుతో కొత్తగా ఆధునిక సదుపాయాలతో కూడిన మార్కెట్లు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ప్రారంభ దశలో 7 నగరాల్లో మొత్తం 580 షాపులు ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం అంచనా వ్యయంగా రూ.26.10 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ప్రాజెక్టును విశేషంగా తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం పలు ప్రత్యేక ఫీచర్లు కల్పించింది. ప్రతి షాపులో సౌర విద్యుత్, వైఫై జోన్, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, ప్రకటనల స్థలం, రూఫ్‌టాప్ కస్టమైజ్డ్ సీటింగ్, సెక్యూరిటీ ఫీచర్లు ఉండేలా పథకం రూపకల్పన జరిగింది. సాంకేతిక మద్దతుతో వ్యాపారంలో పారదర్శకత పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

**ఏ నగరాల్లో ఎన్ని షాపులు?**

| నగరం | షాపుల సంఖ్య | వ్యయం (రూ. కోట్లు) |
|---|---|---|
| అనంతపురం | 100 | 4.50 |
| కర్నూలు | 100 | 4.50 |
| తాడేపల్లి | 40 | 1.80 |
| ఒంగోలు | 100 | 4.50 |
| శ్రీకాకుళం | 100 | 4.50 |
| విజయవాడ | 40 | 1.80 |
| వైఎస్సార్ కడప | 100 | 4.50 |

మొత్తం: 580 షాపులు, రూ. 26.10 కోట్లు

**ఆర్థిక మద్దతు ఇలా:**

ప్రాజెక్ట్‌కు ఉర్బన్ లోకల్ బాడీలు (యుఎల్‌బి) రూ.16.82 కోట్లు సమకూరుస్తున్నాయి. బ్యాంకు రుణాలు (ఎస్ హెచ్ జీ రుణాలు) ద్వారా రూ.8.70 కోట్లు, మెప్మ శిక్షణ, సి బి టి మద్దతుగా రూ.0.58 కోట్లు వెచ్చించనున్నారు.

**బెనిఫిట్స్:**

రెంటల్ ఫీజుల ద్వారా మున్సిపాలిటీలకు ఆదాయం
సౌర విద్యుత్ ద్వారా ఆదాయ మార్గం
విక్రేతలకు మౌలిక సదుపాయాలు, శిక్షణ, బ్యాంకు రుణాలు
డిజిటల్ లావాదేవీలకు సాంకేతిక మద్దతు
స్విగ్గీ, జొమాటో వంటి ఈ-కామర్స్ సంస్థలతో లింకేజీ

**అర్హతలు:**

వయస్సు 18 పైబడినవారు, మున్సిపల్ లెవెల్లో స్ట్రీట్ వెండర్‌గా నమోదై ఉండాలి. టౌన్ వెండింగ్ కమిటీ ద్వారా ఎంపిక జరుగుతుంది. షాపుల కేటాయింపు లాటరీ పద్ధతిలో ఉంటుంది. 2026 మార్చి నాటికి అన్ని నగరాల్లో వీధి వ్యాపారులకు వీటిని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## తీర ప్రాంత భద్రతే ముఖ్యం

* మత్స్యకారులకు సబ్సిడీపై లైఫ్‌జాకెట్లు * వాటిని వేసుకోకుండా సముద్రంలో వేటకు వెళితే చర్యలు * బీచ్‌ల వద్ద హెచ్చరిక బోర్డులు తప్పనిసరి * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ * కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమావేశం

## శ్రీకాకుళం 'మాలి' కుల సమస్యకు పరిష్కారం

* ఆప్షన్ కల్పించిన ప్రభుత్వం
* సమస్యను వెలుగులోకి తెచ్చిన 'జాతీయవార్త' * కృతజ్ఞతలు తెలిపిన నాయకుడు జయరాం మాలి


లోపల పేజీల్లో

## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):** తులసి గాం పంచాయతీ బలరామపురం నకు చెందిన లండ శంకర్ అనే వ్యక్తికి సి ఎం రిలీఫ్ ఫండ్ అందజేశారు.మునుకు ఆపరేషన్ నిమిత్తం 72,292 రూపాయల చెక్కు ను అందజేశారు.ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ నారాయణ,వాసు,జోగరావు,పాపారావు, మాధవ్ ,చిన్న,చంద్రయ్య, మోహన్ రావు,అర్జున్ పాల్గొన్నారు.



# చెత్త తొలగించరూ..!



**సరుబుజ్జిలి, జులై 31(వార్త):** సరుబుజ్జిలిలో ఎక్కడ చూసిన డంపింగ్ యార్డ్స్ దర్శనమిస్తాయి. అపరిశుభ్ర పరిసరాలకు అవార్డులు ఇస్తే మొదటి బహుమతి సరుబుజ్జిలి గ్రామ పంచాయతీకి దక్కాల్సిందే. స్థానికులు గ్రామ సర్పంచ్‌కి, పంచాయతీ సెక్రటరీకి పలుమార్లు ప్రశ్నించిన ఫలితం శూన్యం. నిధులు వంశధార నదిలో కలుస్తున్నాయో, నాయకుల, అధికారుల జేబులో చేరుతున్నాయో తెలియదు. అనారోగ్యానికి అర్థం పట్టేలా తలపిస్తుంది సరుబుజ్జిలి. నంది కొండ కూడలి నుంచి ఎటు చూసినా అర కిలోమీటర్ మేర చెత్తకుప్పలే తారసిల్లుతాయి.

వర్షాకాలం ప్రారంభం కావడంతో సరుబుజ్జిలిలో రోగాల బారినపడి మంచాలపై ఉన్నవారి సంఖ్య క్రమేపీ పెరుగుతుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం సరుబుజ్జిలిపై శ్రద్ద చూపా లని, లేదంటే భవిష్యత్‌లో తీవ్ర ప్రభావాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు.

# మాంసం వ్యర్థాలు నదీ తీరంలో వేస్తే చర్యలు



**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):**జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి ఫరీస్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేశ్ ఆధ్వర్యంలో పురపాల సంఘం పరిధిలోని చికెన్ మటన్ షాపు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. బాహుదా నది వంతెన వద్ద కొంతమంది చికెన్ మటన్ షాప్ యజమానులు మాంస వ్యర్థాలను పారవేస్తున్నందున వారికి సదర ప్రాంతంలో వేయవద్దని మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద నిర్దేశించిన ప్రదేశంలో వేయమని జడ్జి ఆదేశించారు. పట్టణ ప్రాంతంలోని రోడ్ల పైన ఆవులను విడిచిపెడుతున్నందున ఆవుల యజమానులకు హెచ్చరించమని మరియు మైక్ అనౌన్స్మెంట్ చేయమని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.

ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్, మాంసం షాపుల యజమానులు పాల్గొన్నారు.

# డ్రోన్ల ద్వారా ఎరువుల పిచికారీ


**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):** బిర్లంగి గ్రామంలో నానో యూరియా, నానో డీఏపీ డ్రోన్ స్ప్రేయింగ్ ప్రదర్శన విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక వ్యవసాయ టెక్నాలజీలో భాగంగా డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారీ విధానాన్ని రైతులకు పరిచయం చేశారు.డ్రోన్ పిచికారీ ద్వారా పంటలపై సమానంగా, తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎరువులు పంపిణీ చేయడం సాధ్యమవుతోందని, సాధారణంగా ఒక ఎకరానికి కేవలం 7-10 నిమిషాల్లో పిచికారీ పూర్తవుతుందని. దీనివల్ల కార్మిక భారం తగ్గడం, సమయం మరియు వ్యయం ఆదా కావడం, నేల కాలుష్యం తగ్గడంలో సహాయపడుతుందని వ్యవసాయ అధికారి అజయ్‌కుమార్ , సహాయ వ్యవసాయ సంచాలకుడు భవానీ శంకర్ రావు వివరించారు. కార్యక్రమంలో , విలేజ్ వ్యవసాయ సహాయకులు పావని, సాయిచరణ్ పాల్గొన్నారు. రైతులకు నానో ఎరువుల ప్రయోజనాలు, డ్రోన్ వినియోగానికి సంబంధించిన వివరాలను



తెలియజేశారు.రైతులు ఈ ఆధునిక విధానంపై విశేష ఆసక్తి చూపించారు. డ్రోన్ పద్ధతి ఖర్చు తగ్గించి పంట దిగుబడులు పెంచుతుందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ శాఖ ఈ టెక్నాలజీ వినియోగాన్ని మరింతగా విస్తరించేందుకు వివరించారు. అలాగే సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించారు.

# జనసేన నాయకురాలి ఇంట్లో చోరీ





**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):**స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ పరిధి ఈదుపురం గ్రామంలో జనసేన మండల నాయకురాలు పి ఏ సి ఎస్ డైరెక్టర్ బాసి భారతి ఇంట్లో చోరీ జరిగినట్లు రూరల్ ఎస్ ఐ ఈ శ్రీనివాసరావు చెప్పారు. ఈ నెల 21 న ఇంటి తాళాలు వేసి వైజాగ్ లో కుమార్తె ఇంటి దగ్గర ఉంటున్నారని బుధవారం వస్తున్నట్లు ఇళ్ళు శుభ్రం చేయమని తోటి కోడలు ని కోరగా ముందు వైపు తాళం వేసి ఉండగా కారిడార్ పక్కన ఇనుప గేటు తీసి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ కి పాల్పడి విలువైన డాక్యుమెంట్లు , బ్యాంక్ పుస్తకాలు పట్టాదార్ పాస్ పుస్తకాలు చోరీ కి గురి అయినట్లు పిర్యాదు చేసారు. ఇది ఇలా ఉండగా ఈ నెల 25 న ఈమె పి ఏ సి ఎస్ డైరెక్టర్ గా త్రీ మెన్ కమిటీ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసి భాద్యతలు స్వీకరించారు. సంఘటన స్థలాని క్లూస్ టీమ్ పరిశీలించింది.రూరల్ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### జనసేన నాయకురాలికి పరామర్శ

పి ఏ సి ఎస్ డైరెక్టర్, జనసేన పార్టీ వీర మహిళ బాసి భారతి రెడ్డి ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడిని జనసేన నాయకులు దాసరి రాజు ఖండించారు. ఇంటిలో లేని సమయంలో, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు నివాసంలోకి ప్రవేశించి ఇంటి సామగ్రిని ధ్వంసం చేయడం ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుందని అన్నారు. తక్షణమే ఈ దుర్ఘటనపై ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బెందాళం అశోక్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు ఉన్నత అధికారులతో కూడా మాట్లాడి, ఈ దాడిలో పాల్గొన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని కోరారు. ఘటన స్థలానికి నేరుగా వెళ్లి పరిసరాలను పరిశీలించారు. అనంతరం వీర మహిళతో మాట్లాడి ధైర్యం కల్పించారు.



## ఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

**శ్రీకాకుళం, జులై 31(వార్త):** శ్రీకాకుళం-1 డిపో నందు శ్రీకాకుళం-1 డిపో మేనేజర్ శ్రీ హనుమంతు అమరసింహుడు వారి అధ్యక్షతన జోన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చేతుల మీదుగా శ్రీకాకుళం 1 , 2 డిపో లో ఉన్న ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి గురువారం ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి, శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి, జిల్లా ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్, శ్రీకాకుళం 2 డిపో మేనేజర్, జోను విజిలెన్స్ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పలనాయుడు సేవలు చిరస్మరణీయం



**జలుమూరు, జులై 31(వార్త):**జలుమూరు ఎంపిడిఓ కొమరాపు అప్పలనాయుడు పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, సర్పంచులు బగ్గు గోవిందరావు, పంచిరెడ్డి రామచంద్రరావు, చల్లవానిపేట పిఎసిఎస్ చైర్మన్ దుంగ స్వామిబాబు, నాయకులు, కార్యకర్తలు, తహసీల్దార్ జె.రామారావు, మండల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు రేషన్ సరుకుల పంపిణీ



**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):** మున్సిపాలిటీ పరిధి 11వ వార్డులో ప్రభుత్వం మరియు ప్రభుత్వ విప్ బెందాళం.అశోక్ బాబు ఆదేశాల మేరకు వృద్ధులకు రేషన్ బియ్యం ఇంటి వద్దకు అందించారు. డీలర్ ప్రతినిధి తో వార్డు కౌన్సిలర్ ఆశి లీలా రాణి పంపిణీ చేశారు.

## ఘనంగా సువ్వారి జన్మదిన వేడుకలు

**ఆమదాలవలస, జులై 31(వార్త):** ఆమదాలవలస నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ జన్మదినం సందర్బంగా ఆమదాలవలస కార్యాలయంలో కార్యకర్తలు అభిమానులుకేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. అభిమానులు కోరిక మేరకు గాంధీ అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. అభిమానులందరూ గాంధీకి పుష్ప గుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా గాంధీ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన అందరు అభిమానులు, కార్యకర్తలు కు ధన్యవాదములు తెలియచేసారు.మీ ఈ అభిమానం, ప్రేమ, ఆప్యాయత ఎల్లపుడు ఇలాగే ఉండాలని ఆ భగవంతుడును కోరుకుంటున్నాను అని తెలియచేసారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ప్రతినిధి సువ్వారి సత్యనారాయణ (డిల్లీ ), పేడాడ వైకుంఠరావు, అన్నెపు సూరిబాబు, సువ్వారి అనిల్, బొడ్డేపల్లి గోవిందరావు రాపాక ఎక్సఎంపీటీసీ పోతురాజు సూర్యారావు, చింతాడ శివ, దల్లిపేట సర్పంచ్ కంబాబు సూర్యరావు, పైడి విజయరమణ, మోహన్ చౌదరి,గురుగుబెల్లి రాజశేఖర్ బగాది నేతాజీ,మోహన్, సత్యనారాయణ,ధనుంజయ్, అడప వాసు, సంచల యర్రయ్య, దల్లి పాపినాయుడు, రమణ, ఎన్ తవిటిరెడ్డి, విష్ణు, సూర కిరణ్, ఇల్లాకుల శ్రీను, రాజు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రత్తకన్న ఎల్‌సి గేటు వద్ద ప్రమాదం

**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):** స్థానిక రత్తకన్న ఎల్ సి గేటు వద్ద బుధవారం రాత్రి ప్రమాదం జరిగింది. గేటు తీస్తున్న సమయంలో రత్తకన్న నుండి స్పీడ్ గా లగేజీ ఆటో వచ్చి ఢీకొట్టింది. దీంతో రైల్వే గేటు విరిపోయింది.ఆటో కి కూడా నష్టం వాటిల్లింది. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ మహిళకి గాయాలయ్యాయి. ఆటో లేదా గెట్ మెన్ మధ్య తప్పు ఎవరిదీ అనే విషయం పై ఘర్షణ జరిగింది.20 వార్డు ఇన్ ఛార్జ్ సుభాష్ రౌలో సర్ది చెప్పారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు రైల్వే సిబ్బంది చేశారు. దీంతో అరగంట సేపు గేటు వద్ద ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. ఇటీవలి కాలంలో ఆటో ఢీ కొని రైల్వే గేటు విరిగిన సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయి.





## రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డొంకురు, చిన్న లక్ష్మీ పురం, పెద్ద లక్ష్మీ పురం, శివకృష్ణ పురం గ్రామాల ప్రజలు కు వైద్య సేవలు అందించారు.సుమారు మూడు వందల మంది రోగులకు జేమ్స్ హాస్పిటల్ సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకేష్, రామారావు, కళ్యాణ్, మోహన్ వెంకటేష్, రామకోటి, తులసి దాస్, గోపి, ఎల్‌సి రావు, దినేష్, నవీన్ పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ కోసం స్థల పరిశీలన



**ఇచ్ఛాపురం, జులై 31(వార్త):** మున్సిపాలిటీ పరిధి లో సెంటర్ లైటింగ్, డివైడర్ మెరుగుపరుచుట, తహశీల్దార్ ఆఫీసు ఎదుట కొత్త నిర్మాణం కొరకు సుడా ఎస్‌ఈ పి.సుగుణాకర్ రావు పరిశీలన చేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నల్లి రమేష్, ఏఈ జగదీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మందస గ్రామదేవత నూతన గోపుర ద్వార శంకుస్థాపన



**మందస, జులై 31(వార్త):** భక్తుల పాలిట కల్పవల్లి మేజరు పంచాయతీ మందస గ్రామదేవత శ్రీఅన్నపూర్ణమ్మదేవి ఆలయం నూతన గోపుర ద్వారం శంకుస్థాపన కార్యక్రమం ఆగస్టు 1వ తేదీన నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆగస్టు 1వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 7:30గంటలకు మందస పట్టణంలోని శాసనంవీధి జంక్షన్ లో నూతన గోపుర ద్వారం నిర్మాణానికి శంకుస్థాపన జరగనున్నదన్నారు. గతంలో ఈ గోపుర ద్వారం ఓ లారీ ఢీ కొనడంతో ధ్వంసం అయ్యింది. నూతనంగా నిర్మిస్తున్న గోపుర ద్వారం శంకుస్థాపన కార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

**పలాస, జులై 31(వార్త):** నగరంపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు హనుమంతు కృష్ణారావు ఉద్యోగ విరమణ సందర్బంగా పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థులు, గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కృష్ణారావు ఇదే పాఠశాలలో చదివి, రెండు పర్యాయాలు ఇక్కడే ఉపాధ్యాయుని గా పనిచేసి మళ్లీ ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని తెలిపారు. అలాగే విద్యార్థుల ప్రగతిలో, పాఠశాల అభివృద్ధిలో తనదైన శైలిలో చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డి. మధుకేశ్వరరావు, ఎంపీటీసీ బి. మోహన రావు, పీఎంసీ చైర్మన్ బి.లక్ష్మిపతి, హెచ్. వెంకటరావు, జయరాం చౌదరి, ఎండుదొర, ఎం.ఉపేంద్ర గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు కే. రమణ, టి. యర్రన్న, పి. సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, ఎల్.శ్రీదేవి, ఎన్. మంగరాజు, జి. నిర్మల, జి. యామిని, సీ.హెచ్. ఉమారావు, వై. కాళిదాసు, పి. గజేంద్ర రావు, ఎం.అప్పల రామయ్య, ఆర్. ఇంద్రసేనరావు, ఎన్. గౌరీ నాయుడు, బి. చంద్రశేఖర్, బి. ఉత్తర కుమారి, జే. నారాయణ, జి. విశ్వనాధం, బి. నాంచారమ్మ, పి. చిన్నారావు, బి. సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.



# అల్లాడ సొసైటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**జలుమూరు, జులై 31(వార్త):** అల్లాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ చైర్మన్‌గా వెలమల చంద్రభూషణ్, డైరెక్టర్లుగా సనపల రాంజీ, కొబగాపు వెంకట్రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎళ్ల వేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, రైతు సమస్యలపై దృష్టి సారించి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షల మేరకు రైతుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యం, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, జెడ్పీటీసీ మెండ రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తత్ర బలరాం, చల్లవానిపేట, నరసన్న పేట పిఎసిఎస్ చైర్మన్లు దుంగ స్వామిబాబు, ఇసా అప్పారావు సారవకోట మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, అడపా చంద్రశేఖర్, కింజరాపు సత్యనారాయణ,దుంగ మన్మధ, మునికోటి దాంబాబు, బగ్గు గోవిందరావు, పంచిరెడ్డి రామ చంద్రరావు, సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యుల, డీసీసీబీ సీఈవో, డీజీఎం, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# చేతనంతోనే మహిళల రక్షణ




**పలాస, జులై 31(వార్త):** చేతనంతోనే మహిళల రక్షణని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె. వెంకట లక్ష్మి అన్నారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె. వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, "స్త్రీలు విద్యార్థినులుగా, విద్య ద్వారా తమను తాము సాధికారంగా మార్చుకుంటే లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందవచ్చు" అని పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆమె కళాశాల నుండి ఇందిరా గాంధీ చౌక్ వరకు చేపట్టిన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. మహిళల సాధికారత కోఆర్డినేటర్ ఏ. సునీత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఈ ర్యాలీలో భాగస్వామ్యం అయ్యారు. కళాశాల మహిళ సాధికారిత విభాగం, విద్యార్థులు కలిసి ఈ చర్యల ద్వారా మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టడంలో భాగంగా ప్రజలకు సరైన సందేశాన్ని అందించడానికి ప్రయత్నించారని తెలిపారు.

# కిల్లోయి కాలనీ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



**మందస, జులై 31(వార్త):** మందస మండలంలోని కిల్లోయికాలనీలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమశాఖల పరిధిలో నడుస్తున్న అన్ని హాస్టల్స్ కు అధికారులు తనిఖీ చేయాలన్న ఆదేశాల మేరకు కిల్లోయి కాలనీలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను పరిశీలించినట్టు ఏపీఓ కూర్మారావు చెప్పారు. ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట మరియు భోజన గదులను త్రాగునీరు ఆర్వో ప్లాంట్ ను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పాఠశాల ఆవరణలో ఎక్కడ పిచ్చి మొక్కలు గాని, చిన్న చిన్న నీటి నిల్వలు కూడా ఉండకుండా జాగ్రత్త వహించాలని ప్రధానోపాధ్యాయుధ మదన్మోహన్ రావు, సిబ్బందికి సూచించారు. పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలతో పాటు శానిటేషన్, మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. ప్రతి శుక్రవారం కూడా ఫ్రైడే డ్రైడే నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.

కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ ముఖలింగంతో పాటు డిప్యూటీ వార్డెన్ నారాయణ, ఉపాధ్యాయులు చంద్రమణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సమాచారం అందించాలి



**మెళియాపుట్టి, జులై 31(వార్త):** సమాచార హక్కు చట్టం 2005 నిబంధనలకు అనుసరించి ఆయా ప్రభుత్వ శాఖలకు ఆర్.టి.ఐ ద్వారా వచ్చే ఆర్జీలపై సకాలంలో ఆర్జిదారులకు సమాచారం అందించ వలసిన బాధ్యత ఆయా శాఖలపై ఉందని తహసిల్దార్ పాపారావు అన్నారు. మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి సమాచార హక్కు చట్టం 2005 కింద గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి ఆర్టిఐ ద్వారా వచ్చిన అర్జీలు క్షుణ్ణంగా పరిశీలన చేసి తగు సమయంలో సరైన సమాచారాన్ని ఆర్జిదారులకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు, ఆవశ్యకత గురించి తెలియపరిచారు. సమాచార హక్కు చట్టం 2005 సంబంధించి రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహణ చేసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులకు, వ్యవసాయ సహాయకులకు అన్నదాత సుఖీభవ కింద వచ్చిన 113 ఎన్పీసీఎల్ లింకులేని రైతులకు త్వరిత గతిన బ్యాంక్ ఎకౌంట్ కు లింకు చేసి రైతులకు తెలియపరచవలసిందిగా సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్ బి. పాపారావు, వ్యవసాయ అధికారి దానకర్ణుడు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన



**మందస, జులై 31(వార్త):** మందస పట్టణంలో సమాచారహక్కు చట్టంపై రైతులకు వ్యవసాయాధికారి జి.నాగరాజు అవగాహన కల్పించారు. ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి వివరంగా వివరించారు. కాగా, మండలంలోని మఖరజోల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ ఏడీఏ మండేలా రామారావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయం లో అనుసరించాల్సిన మెళుకువలు వివరించారు. ఖరీఫ్ సీజన్ కావడంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి జి.నాగరాజు, వ్యవసాయ విస్తరణాధికారులు పుష్ప ఉదయ్ కుమార్, కొండల జ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం



**సరుబుజ్జిలి, జులై 31(వార్త):** ప్రజా శ్రేయస్సు కొరకే "కూటమిప్రభుత్వం అడుగులు వేస్తుందని, బూతు కమిటీ కన్వీనర్ కోర్ను సూర్యనారాయణ అన్నారు. సుపరిపాలన తొలి అడుగులో భాగముగా సరుబుజ్జిలి మండలం చిగురు వలస పంచాయతీ లో గ్రామాలలో గురువారం పర్యటించించారు. ఇంటింటికి వెళ్లి, కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధిని వివరించి, పాలన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ కమిటీ అధ్యక్షులు బసవ ఉమా మహేశ్వర రావు ప్రజా శ్రేయస్సు కొరకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరితపిస్తారని, అందుకు అనుగుణంగానే సుపరిపాలన చేస్తున్నారన్నారు. కూటమి అంటేనే పేద ప్రజల ప్రభుత్వమని, ప్రజలకు ఏం కావాలో అదే సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారన్నారు. అనంతరం చిన్నారులతో కాసేపు ముచ్చటించి ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకొని, గ్రామ సమస్యలను విని, సంబంధిత అధికారులకు చేరవేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష బృందం, గ్రామ టీడీపీ నాయకులు, మాజీ డీలర్ రాజారావు విద్యకమిటి చైర్మన్ వాన రాజు టిడిపి నాయకులు పి.రాము మండలం మహిళా అధ్యక్షురాలు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**మందస, జులై 31(వార్త):** కూటమి ప్రభుత్వంతో సంక్షేమం సాధ్యమవుతోందని పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. మందస మండలం బెల్లుపటియా గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుపరిపాలనే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళు తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షానే ఉంటుందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. గడచిన సంవత్సరం కాలంలో ప్రజలకు అందించిన, రానున్న కాలంలో అందించనున్న సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తున్నారన్నారు. దశలవారీగా రాష్ట్రంలో భారీగా ఉద్యోగాల కల్పనకు సీఎం శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ శిరీషాను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ లబ్బ రుద్రయ్య, పీరికట్ల విఠల్ రావు, దువ్వు బాబూరావు, రట్టి లింగరాజు, ఎం.నవీన్ కుమార్, మెట్ట మహేష్, కె.అర్జునుడు, టీడీపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.





**పలాస, జులై 31 (వార్త):** గరుడభద్ర పంచాయతీ మర్రిపాడు గ్రామంలో గురువారము తొలి అడుగు కార్యక్రమము నిర్వహిం చారు. మండల అధ్యక్షుడు సూరడ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమునకు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌత శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గరుడ భద్ర, మర్రిపాడు, తర్లాగడూరు గ్రామాల నుండి వచ్చిన మహిళలు శిరీష ను తిలకం దిద్ది సత్కరించారు. అనంతరం మర్రిపాడు ఇంటింటికి వెళ్లి దేశం పార్టీ సంవత్సరం పాటు కూటమి ప్రభుత్వము హయాంలో ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమం కోసం వివరిం చారు. ఆగస్టు నెల నుండి మహిళకు ఉచిత పథకం ప్రవేశపెడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస ఏఎంసి అధ్యక్షులు మల్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నక్క చంద్రకళ, శశి ఉమామహేశ్వరరావు, సూరిబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ రాపాక శాంతమూర్తి, సింగలపల్లి బాలకృష్ణ, రేల్ల దానయ్య, మురిపి నారాయణరావు, మురిపింటి కర్రయ్య, చక్ర ధనరాజు, ఎరిపెల్లి దుర్గారావు, అంబటి నారా యణరావు. మోహన్ రావు, ఎరిపెల్లి మామయ్య, గరుడ భద్ర గౌరీ శంకర యూత్ కమిటీ అధ్యక్షులు ప్రవీణు, టి లక్ష్మణరావు, తెలుగుదేశ పార్టీ మహిళలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబుగాం, పొత్తంగిల్లో గురువులకు సన్మానం

**మందస, జులై 31(వార్త):** అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి, బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు మజ్జి వైకుంఠరావు, సున్నపు మోహినిలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు అంకితభావంతో పనిచేశారని వక్తలు అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎ.సీతమ్మ, కోదండరామ్, భాస్కర్, రమేష్, జేజేరావు, కె.ధనరాజు, బాబురావు, మాజీ ఎంపీటీసీ చౌదరి మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మందస మండలంలోని పొత్తంగి ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘ కాలం పాటు ఉపాధ్యాయులుగా పని చేసి ఇటీవల బదిలీపై వెళ్ళిన టి.మురళి, బి.చిరంజీవి, జి.వసంతనాయుడులకు పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహుకరించారు. ఉపాధ్యాయుల సేవలు అమోఘమని పలువురు వక్తలు అన్నారు. ఉపాధ్యాయుల చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో మందస మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు దల్లి జానకిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వనిమల ఢిల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు కవితారాణి, చంద్రశేఖర్, జీరు విజయ్, మద్దిల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ




**పలాస, జులై 31 (వార్త):** పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు సమక్షంలో అగ్రిటెక్ కార్యాలయంలో గురువారం పలాస, వజ్రపు కొత్తూరు మండలాల పరిధిలో గల ఆర్ ఎస్ కె ఇంచార్జీ లు, వి విఎ,వి హెచ్ ఎ లకు రెండో స్పెల్ ప్రకృతి వ్యవసాయం పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించారు. మొత్తం మూడు రోజుల శిక్షణా కార్యక్రమం లో భాగంగా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు,పి ఎం డి ఎస్ విధానం, ఇవిసి విజయకుమార్ పిఎండి ఎస్ లో ఉన్న సైన్స్ ఉద్దేశం గూర్చి వీడియో వేసి టెలికాస్ట్ చేసి చూపించారు. అనంతరం ఎడిఎ రామారావు మాట్లాడుతూ ప్రతి ఆర్ ఎస్ కె పరిధిలో ఉన్న ఎ పి సి ఎన్ ఎఫ్ స్టాఫ్ సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు వెలుగు ఎ పి ఎం జాంబవతి మాట్లాడుతూ సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలాస, వజ్రపుకొత్తూరు వ్యవసాయాధికారులు కె పోలారావు , ధనుంజయ ఎ ఇ ఓ లు లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ ఎఫ్ ఎ శివాజీ, ఎం టీ సూర్యనారాయణ, ట్రైనింగ్ పర్సన్ నాగరాజు, డి ఎం ఎం టీ ఎస్ ధనుంజయ రావు ,పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ పాస్‌బుక్‌లను విభజించుకోండి

**జలుమూరు, జులై 31(వార్త):** జలుమూరు మండలం రావిపాడు రెవెన్యూ గ్రామములో రీ సర్వే లో భాగముగా జాయింట్ ఎల్‌పీఎం ఉన్న రైతులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జె.రామారావు మాట్లాడుతూ జాయింట్ గా ఉన్న ఖాతాలని పారికత్తుల ద్వారా విభజించుకొని భూమి మీదకి వెళ్లి విభజించుకున్న వారికీ సబ్ డివిజన్ చేసి వారి పట్టాదారు పాసు పుస్తకములో జాయింట్ లేకుండా చేస్తామన్నారు. దీనికి రూ.50 మాత్రమే సర్వీస్ ఛార్జ్ ఉంటుందని తెలిపారు. దీనిని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని, లోన్, రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. సమావేశములో రీ సర్వే డీటీ, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ విజయవంతం



**పలాస, జులై 31(వార్త):** పలాస కాశీబుగ్గ పట్టణ వైస్సార్సీపీ నాయకులు ఆధ్వర్యంలో గురువారం 6వ వార్డు, 8వ వార్డుల పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపీ, మునిసిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి, 21వ వార్డు కౌన్సిలర్ పట్టణ వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి పప్పల ప్రసాదరావు, వైస్సార్సీపీ పట్టణ యువ జన అధ్యక్షుడు పోతనపల్లి, 6వ వార్డు కో-ఆప్షన్ సభ్యులు రొనంకి శ్రీనివాసరావు, ఎక్స కౌన్సిలర్ అట్టడా మాధవరావు, సంపతిరావు జయరాం, ముడి ముంచి జోగరావు, 8వ వార్డు కౌన్సిలర్ పిచ్చుక అజయ్, వైస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు మునిసిపల్ సీనియర్ కౌన్సిలర్ గుజ్జు జోగరావు, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం మైనార్టీ విభాగం అధ్యక్షుడు మధీన.భాష(తమిమ్) వైస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు నర్తు వెంకటరమణ, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్‌కుమార్, పలాస నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు తూముల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ పలాస నియోజకవర్గం అధ్యక్షుడు వాయిలపల్లి శ్రీనివాస్, వైస్సార్సీపీ మునిసిపల్ కౌన్సిలర్లు సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు, పప్పుల ప్రసాదరావు, కర్రి మాధవరావు, సవర సోమేశ్వరరావు, వైస్సార్సీపీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, వైస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బిరాటి.వల్లభారావు, వైస్సార్సీపీ పట్టణ కార్యదర్శులు రంది రాజారావు, మార్పు రాము, వైస్సార్సీపీ నాయకులు బోనెల రవి, రాంబాబు, స్థానిక 6, 8వ వార్డుల్లోని వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

**మందస, జులై 31(వార్త):** మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని, ప్రజలు మోస పోయామని ఇప్పటికే గ్రహించారని బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీలో వైకాపా నాయకులు అన్నారు. మందస మండలంలోని పలు పంచాయతీల్లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ష్యూరిటీ పేరుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మోసం మాత్రం గ్యారంటీగా చేశారని ఆరోపించారు. అబద్ధపు హామీలు, అమలు చేయలేని పథకాలు, తప్పుడు ప్రచారాలతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వ అసలు స్వరూపం బయటపడిందన్నారు. ప్రజలకు నిలువునా మోసం చేశారని, ఇప్పటి నుంచే ప్రజలు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరావు, జిల్లా కార్యదర్శి అగ్గున్న సూర్యారావు, యువజన అధ్యక్షుడు శానాపతి కిషోర్ కుమార్, సీనియర్ నాయకులు గిన్ని తిరుపతిరెడ్డి, శిష్టు బాపూజీ, గౌడు కురా, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, చింతాడ గణపతి, బాడ జగన్నాయకులు, రౌతు దుర్యోధన, సవర నీలకంఠం, ఎంపీటీసీ కంచిబెహరా, సర్పంచ్ లు గున్న రమణ, దుంపల వైకుంఠరావు, కర్రి గోపాలకృష్ణ, సిందిరి జగన్, నాగేశ్వర జయరాం, తలగాన హరికృష్ణ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



**జలుమూరు, జులై 31(వార్త):** జలుమూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు గురువారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థుల జ్ఞానాన్ని, బోధన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ హయాంలో వికసిత భారత్

**సరుబుజ్జిలి, జులై 31(వార్త):** ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, దేశ ప్రగతికి, రక్షణ, విద్యా , వైద్య రంగాల వృద్ధిలో అవలంబించిన విధానాలను తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా సరుబుజ్జిలిలో భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల గోవిందరావు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సురవరపు పద్మ.. కుట్టుమిషన్ సభ్యులతో వివరాలు తెలుసుకున్నారు. సచివాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# శ్రీకాకుళం మాలి కుల సమస్యకు.. పరిష్కారం

* ఆప్షన్ కల్పించిన ప్రభుత్వం * సమస్యను వెలుగులోకి తెచ్చిన జాతీయవార్త
* కృతజ్ఞతలు తెలిపిన నాయకుడు జయరాంమాలి




మందస, జూలై 31(వార్త): శ్రీకాకుళం జిల్లాలోని మాలి కులస్తుల సమస్యకు ఎట్టకేలకు తెర పడింది. వీరి సమస్యను పలు దఫాలుగా 'జాతీయవార్త' వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో మాలిబెర్ పేరిట మాలి కులస్థులకు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్స్ మంజూరుకు ప్రభుత్వం ఆప్షన్ కల్పించారు. వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో మాలి కుటుంబాలు తక్కువగానే ఉన్నాయి. వీరంతా పేద కుటుంబాలే. కొంతమంది గుడుల్లో పూజారులుగా వృత్తి చేసుకుంటుండగా.. మరికొందరు కూలీ పనులు చేసుకుంటున్నారు. ఇటీవల ఈ కులానికి పెద్ద సమస్య వచ్చింది. వీరంతా మైనార్టీలుగా గుర్తింపు ఉంది. వీరికి గతంలో బీసీ డి 18 సీరియల్ నంబరుతో కుల ధ్రువీకరణ పత్రాలు అందేవి. మాలిబెర్‌గా కేస్ట్ సర్టిఫికెట్లును అధికారులు అందించేవారు. హఠాత్తుగా ఆన్లైన్లో వీరి కులానికి సంబంధించిన వివరాలు కనిపించడంలేదని, దీంతో కుల ధ్రువీకరణ పత్రాల జారీ నిలిచిపోయిందని మాలి కుల పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల డీఎస్సీని ప్రకటించడంతో కొద్దో, గొప్పో చదువుకున్న మాలి కులానికి చెందిన డీఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నాలు చేయడం ప్రారంభించారు. ఈ సైట్లో కూడా తమ కులం కనిపించకపోవడంతో తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీలో దరఖాస్తు చేసుకుందామంటే అది కూడా సాధ్యపడడంలేదని వారు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ డీఎస్సీకి తాము దరఖాస్తు చేసుకోలేక అవకాశం కోల్పోతామని వారు కన్నీటి పర్యంతమయ్యారు. హఠాత్తుగా తమ కులానికి సంబంధించిన వివరాలు నెట్లో ఎలా మాయం అయ్యాయి.. కారణాలు ఏమిటో తెలియక అధికారుల చుట్టూ తిరిగారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన 'జాతీయవార్త' సీరియల్ సమస్యను ప్రచురించారు. మాలి కులస్థుల పడుతున్న ఇబ్బందులను వెలుగులోకి రావడంతో స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం మాలి కుల అభ్యర్థులకు డీఎస్సీలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. ఇటీవల మాలి కులస్థులకు పూర్తిస్థాయిలో కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడానికి ఆప్షన్ కల్పించడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'జాతీయవార్త' చేసిన మేలుకు మాలిబెర్ కులస్థులు ధన్యవాదాలు తెలిపారు.












## జాతీయవార్తకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం

రెవెన్యూశాఖ మాలి కులానికి 'మాలిబేర్' పేరుతో కేస్ట్ సర్టిఫికెట్లును అందిస్తున్నారు. ఇటీవల తమ కులం వివరాలు ఆన్లైన్తో పాటు ప్రభుత్వ వెబ్సైట్లలో కనిపించలేదు. చాలా ఇబ్బందులకు గురయ్యాం. ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించింది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలంటే కులం అవసరం. కానీ, మా కులం వివరాలు వెబ్సైట్లో కనిపించలేదు. దీంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాం. సమస్యను తెలుసుకున్న జాతీయవార్త ప్రతినిధి 'కొంచాటి ఆనంద్' మా సమస్యను వివరంగా ప్రచురించారు. దీంతో డీఎస్సీకి ఏర్పడిన ఆటంకాలు ఇటీవల తొలగిపోయాయి. నేడు కుల ధృవీకరణ పత్రాల సమస్య కూడా తొలగిపోయింది. మా కులం తరుపున 'జాతీయవార్త'కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.

– జయరాంమాలి, మాలి సంక్షేమ సంఘం నాయకుడు

# తీర ప్రాంత భద్రతే ముఖ్యం

* మత్స్యకారులకు సబ్సిడీపై లైఫ్‌జాకెట్లు
* వాటిని వేసుకోకుండా సముద్రంలో వేటకు వెళితే చర్యలు
* బీచ్‌ల వద్ద హెచ్చరిక బోర్డులు తప్పనిసరి
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమావేశం




శ్రీకాకుళం, జూలై 31(వార్త): జిల్లాలో తీరప్రాంతాలైన బారువ, కళింగపట్నం, భావనపాడు తదితర తీర ప్రాంతాల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రధానంగా మత్స్యకారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలన్నారు. సముద్రంలో వేటకు వెళ్లే ప్రతి మత్స్యకారుడు భద్రతతో కూడిన లైఫ్ జాకెట్ విధిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 40 శాతం సబ్సిడీతో లభించే లాబ్ జాకెట్లను 60శాతం లబ్ధిదారు భరించాల్సి ఉన్నప్పటికీ అందులో 30 శాతం కలెక్టర్ నిధుల నుండి సమకూరుస్తామని, మిగిలిన 30 శాతం కూడా సిఎస్ఆర్ నిధుల నుండి అందించే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అయితే లైఫ్ జాకెట్ల పంపిణీ అనంతరం లైఫ్ జాకెట్ లేకుండా ఏ ఒక్కరు సముద్రంలోకి వెళ్ళరాదని, వెళ్లిన వారిపై చరణ తప్పవని హెచ్చరించారు. నభ్మిత్రా యాప్ ద్వారా ఫిషింగ్ బోట్ల ట్రాకింగ్ చేయాలని సూచించారు. కొన్ని తీర ప్రాంతాల్లో నెట్ కనెక్టివిటీ కోసం ఎన్ఐసి జిల్లా సమాచార అధికారితో సమన్వయం చేయాలన్నారు. బోట్లు ఇతర పోర్టుల నుంచి మానవీయ కారణాలతో వచ్చినా, నిర్వాహక అనుమతి లేకుండా పోర్టులోకి ప్రవేశించకుండా చర్యలు చేపట్టాలన్నారు. బీచ్‌ల వద్ద ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సెలవు దినాలలో, ఆదివారాల్లో ప్రొఫెషనల్ ఈతగాళ్లు బీచ్‌ల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ, మత్స్యకార ప్రాంతాల్లో వాలీబాల్, నెట్ తదితర క్రీడా సామాగ్రి అందించాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. తీర ప్రాంత మెరైన్ పోలీస్ స్టేషన్‌లకు బయో ఫెన్సింగ్ విధానంలో కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా తీర ప్రాంతాలలో వాచ్ టవర్లు నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, మెరైన్ ఏఎస్పీ , ఇండియన్ నేవీ స్టాఫ్ ఆఫీసర్ ఆదిత్య పాండే, డీఆర్వో ఎం.వెంకటేశ్వర రావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, విపత్తుల నిర్వహణ శాఖ డీపీఎం రాము, మత్స్య శాఖ డీడీ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546